# ప్రేమార్పణ

శ్రీ రంధి సోమరాజు.

డా॥ పిల్లలమర్రి వెంకట రామయ్య

ఒకే జీవంలోనికి మారిపోవడానికేమైనా వీలుంటే వారిపాటికి అర్ధనారీశ్వరులై పోయివుందురు. పూలతోబాటు తేనే ఏ ప్రకారంగా ఉంటుందో, నీరు పల్లానికి ఏ ప్రకారంగా పారుతూవుంటుందో, లోయలో రెండుకొండలూ ఏవిధంగా ఏకమౌతూవుంటాయో, అదేవిధంగా వాళ్ళ ఉత్సాహం, వాళ్ళ అభిప్రాయాలూ, వాళ్ళ ప్రేమ అన్నీ అలా తీగల్లా వాళల్లో అల్లుకపోయాయి. ఆ అల్లిక బిగిబిగి వాళ్ళ హృదయాలది. ఆ హృదయాలరసం వారి ఆనందానిది, ఆయానందానికి అంతులేదు. అలా ఉండేవారి జీవితంలో కొంచెం ఎడబాటు కలుగవలసి వచ్చింది. దానికి వారు సహించలేరు. ఓపిక పట్టలేరు. వారిద్దరూ అలా స్టేషన్‌లో విడిపోయారు. ఆమె అమ్మగారింటికి కన్నీరు బెట్టుకొని మోయలేనిభారంతో బిగిసిపోయిన కంఠంతో వెళ్ళిపోయింది. అతడు హృదయంలో అంతా అణచుకొని చింతపిక్కలంత నీటిచుక్కలు కళ్ళల్లో ఉండగా నడువలేనికాళ్ళతో నడచి ఇంటికి కారెక్కాడు.

దినాలుగడుస్తున్నాయి. ఉత్తరాలద్వారా హృదయాల్ల ఏడ్పులు తెలియపర్చుకున్నారు. త్వరలో రమ్మన్నాడు. వచ్చేస్తానంది. తల్లి దండ్రులు తమ ముద్దుపట్టినప్పుడే వెళ్ళవద్దన్నారు. మామగారి మీద కోపంవల్ల అతడిక్కడకురాడు.

ఆలోచిస్తూవుంది. ఆమెకు పువ్వులు కన్పించాయి. వాటివాసన వెదజల్ల బడుతూంది. 'మళ్ళీ ఆ వాసన ఆపూలల్లో జేరుతుందో? భూమితో కలిసిపోతూవున్న ఆయాకాశం నిజంగా కలుస్తూవుందా? ఆ రైలుబద్దీలు ఆమూలలో కలుసుకుంటున్నాయా? జాబిల్లి వెదజల్లుతూవున్న ఆ వెన్నెల మళ్ళీ అతనిలో జేరుతుందా? పిచ్చిదాన్నైపోతున్నానా? మళ్ళీ నేనెందుకువెళ్ళలేను? ఎందుకు కలసుకోను? నేనెందుకిలాంటివి తలుస్తున్నాను? మేమెప్పుడూ కలసుకుంటాం.' ఎదుటనున్న బొమ్మల్ని చూసింది. 'ఆ సీతారాములు మళ్ళీ కలసుకొలేదూ? ఆ నలదమయంతులు కలుసుకోలేదూ? చంద్రమతీ హరిశ్చంద్రులు కలసుకోలేదూ?' అటూ ఇటూ చూసింది. ఇందాకటినుండి ఆదొడ్డిలో ఆడుకుంటున్న పిచ్చుక జంటలోని మగపిచ్చుకను ఒక గ్రద్ద చంపేసింది. [illegible] తరిమివేసాడు. ఆడు

'ఆ యాడుపిచ్చుక గతేమిటి? ప్రకృతిలో ఆపిచ్చుక ఈ యెడబాటును సహించగలదా? సహించలేదు.ఏ మాత్రం సహించలేదు. నేను రేపే వెళ్ళిపోతాను.' మళ్ళీ ఆ పిచ్చుకను చూసింది. అది దుఃఖంతో ఆ కొమ్మమీ దలా ఉండిపోయింది. అక్కడికింకో మగపిచ్చుక వచ్చింది. కాస్సేపు రెండూ కొమ్మమీద అటూ ఇటూ తచ్చాడాయి, ఎగిరిపోయాయి. 'ప్రకృతిలో ఇంత అన్యాయమా? మొగుడు చచ్చిపోయినవెంటనే ఇంకో పిచ్చుకతో వెళ్ళిపోయిందా?' ఆమె ఆలోచిస్తూవుంది. హృదయంలో ఆమెకు ఆరాటం ఎక్కువైంది....'వెళ్ళిపోవాలి. నేనింక వెళ్ళిపోవాలి' అని పదిసార్లనుకుంది. ఆమెకు గోడనున్న కేలండరు కన్పించింది. నిన్నటితారీఖు అలాగే ఉండిపోయింది. గబగబా వెళ్ళి చింపేసింది. తనహృదయంలోని కోరికను చింపేసుకున్నానని అనుకుంది. 'మళ్ళీ నిన్నటిరోజు ఎప్పటికైనా వస్తుందా?' ఆలోచించింది. ఆమెకు భయంవేసింది. హృదయంలో భర్తను చూడాలి, చూడాలని ఏడ్చింది. అంతకంతకు ఆమెకు తొందర ఎక్కువైపోతూంది. ఆగలేకపోతూంది. నిలబడుతుంది. కాస్సేపు కూర్చుంటుంది. పడుకుంటుంది. మళ్ళీ తిరుగుతుంది. ఇంతలో చీకటిపడింది. వానవచ్చింది. అది హోరునకురుస్తూంది. 'వర్షమైవెలసి ఆ మేఘం సమసిపోతూందే? మళ్ళీ మా ప్రేమ కలుస్తూందా?' అని వణకింది. ఒక్కసారి ఆమె శరీరం జలదరించింది. గాలివీస్తోంది. వర్షపుతుంపరులు కిటికీవద్దనున్న ఆమెముఖాన్ని జొట్టిస్తు, కోశను తడుపుతున్నాయి. అలా చూస్తూ నిలబడిపోయింది. ఆరోజున రైలు బండిమీద ఆమె కూర్చున్నప్పుడు ఆమె భర్త నిలబడినచోటు, అతని విచారమైన ముఖం ఇప్పుడామెకు కనుపిస్తున్నాయి, బయట వర్షం హోరున కురుస్తూంది. ఆమెతలంపులన్నీ ఆ హోరులో కలసిపోయాయి. చల్లగాలితగులుతోంది. ఒక్కసారి ముఖంమీది తుంపర్లు తుడుచుతుంది. విచారంతో ఆ తుడుచుకోవడంలో బొట్టు చెరుపుకుంది. ఎఱ్ఱగా తనచేతిమీద కన్పిస్తే ఏమిటో అని భయపడింది. అదిబొట్టు. 'నేను బొట్టును చెరుపుకున్నానా?' కంపిల్లిపోయింది. గిజగిజా ఆమె గుండెలు గింజుకున్నాయి. ఆమెకళ్ళు వేడినీళ్ళు కారుసున్నాయి. రయ్‌రయ్‌మని వరం కురు

యొక్క కదలికను చూపుతూంది. ఆధ్వనికి ఆగలేకపోతూంది. నడచి ఇంట్లోనికి వెళ్ళిపోబోయింది. వర్షం హోరున మృత్యువులా వెనుకనుండి తన్ను తరుముకొస్తూవున్నట్లుగా తలచి హడలిపోయింది. వెనక్కి తిరిగి చూడలేకపోయింది. గబగబా అడుగులేసింది. అడుగుల శబ్దం వినిపిస్తూవుంటే ఎవరో వస్తున్నారని వెనక్కి తిరిగిచూడబోయింది. గ్రహించింది. ఆమెకు భయమెక్కువైంది. గదిలో మంచంమీద పడుకొని ఉండిపోయింది. ఎగయూపిరి విడుస్తూవుంది. అది ఆమెచింతను నిరూపిస్తూవుంది. ఆమెహృదయం భారంగా పైకి క్రిందికిలేస్తూవుంది. ఆభారంతో ఆమె కనురెప్పలలాగే మూసుకపోయాయి. ఆలోచిస్తూవుంది. అలా ఆలోచించి, ఆలోచించి ఈదేహాన్ని మరచిపోయింది. ఆమరపులో ఏవో చూస్తూవుంది. అందులో ఆమె నాయికి. నృత్యం చేస్తూవుంది. మడమెత్తి గజ్జెకదిపింది. ఆమె ప్రియుడు వస్తున్నాడు. ఒక్కసారి చేయిపైకెత్తి అభినయపూర్వకంగా క్రిందికిలాగింది. గాజులు గలగలానవ్వాయి. ప్రియుడు చకచకావచ్చాడు. ప్రియుడ్ని చూసింది. ఆనందంతో నృత్యం చేస్తూవుంది. కాళ్ళుచేతులొక్కసారి కదిపింది. అతనికి జగమంతా కదిలినట్టుగావుంది. ఆ కదిపిన కాళ్ళు చేతులలాగే కదులుతున్నాయి. మేడ దద్దరిల్లిపోతూంది. హృదయాన్ని ఆవేశపూరితంగా ప్రేమార్పణచేసి వంగింది. ఒక్కసారి ఊగిపోయింది. ప్రియుడు ప్రేమలో ఊగుతున్నాడు. మళ్ళీ నృత్యంలో చకచకా అడుగులువేస్తూంది. పువ్వులుకోస్తూంది. జ్యోతులు వెలిగిస్తూంది. ఆ జ్యోతులమధ్య విలాసంగా వెలిగిపోతూంది. ఆమెహృదయంలో పొంగింది. ఆపొంగు విజృంభించింది. మేడ వీగిపోతూంది. ప్రియుడు దానిలో ఐక్యమైపోతున్నాడు. ఝల్‌ఝల్‌ధ్వనులతో గబగబా నృత్యం చేస్తూంది. మేడ పడిపోతుందా అనిపిస్తూవుంది. అది ఊగిపోతూంది. అందులో ప్రియుడు ఊగిపోతున్నాడు. నృత్యంలోని పరవశత్వంతో ఒళ్ళు మరచిపోయి నాట్యమాడుతూంది. 'రాధా పడిపోతున్నాను' అని ప్రియుడు అన్నాడు. ప్రేయసికి వినిపించలేదు. 'రాధా....నేను పడిపోతున్నా' ప్రేయసికి వీనులులేవు. ఏమిచేస్తున్నదో ఆమెకేతెలియదు. జోగిపోతూవుంది. మేడూగిపోతూవుంది. ఒకభాగమప్పుడే పడిపో

ఆమె ఆగిపోయింది. ఎఱ్ఱగా కళ్ళు విప్పింది. 'పడిపోతున్నా' అని మేడవిరిగిపోగా ప్రియుడు పడిపోయాడు. 'నాథా!' పరుగెట్టింది. 'నాథా........' అని గట్టిగా అరచి తేరిపార చూసింది. నక్షత్రాలవెల్లు చూసింది. ఆమెకు భయమెక్కువైపోయింది. శివరాత్రి తన్ను పిలుస్తున్నట్టు ఆమె కనిపించింది. తన భర్త పడిపోవడం, ఇల్లు కూలిపోవడం, ఆమెకు గుండెలు బ్రద్దలైపోయాయి. చెంపకాయకొట్టి మిఠాయి పెట్టినట్టుగా తెల్లవారిపోయింది. ఆమె అత్తవారింటివద్దనుండి తంతివార్త వచ్చింది. వెంటనే ఆమెను రమ్మని, అందులోని వార్త. బ్రద్దలౌతూన్న ఆమె గుండెల్లో గునపపుపోటువేసి దాన్నింకా బ్రద్దలకొట్టుతూన్నట్టయిందామెకు. భర్తను చూడాలని ఆమెకు ఆరాటం-ఇల్లు దగ్గఱ పడుతూన్న కొద్దీ ఎక్కువైపోయింది. తీరా చూసేటప్పటికి ఆమె గుండెలు బ్రద్దలైపోతాయేమోననిపిస్తూ వుంది. మేడమెట్టులొక్కొక్కటీ ఎక్కుతూంది. ఎవరి హృదయం మీదనో అడుగులు వేస్తూన్నట్టుగా ఆమెకనిపించింది. అంతా నిశ్శబ్దం ఆ గదిలో చొరబడింది. అక్కడ చుట్టూ గుమస్తా, డాక్టరు, బంట్రోతు నిలబడివున్నారు. సగం చచ్చిపోయింది. గబగబా పరుగెట్టింది. మబ్బు కమ్మిన కళ్ళతో చూస్తూ వుంది. ఒక్కసారి ఎదుటనున్న మంచంమీద చేతులు చాచి 'మనో—....' అంది. ప్రాణంలేని జీవి పలకడం ఎట్లు? 'మనోహరా........' అతనిలో ఆమెకు చలనమేమీ కన్పించలేదు. ఒక్కసారి చేతులార కదిపింది. 'ఏమయింది..........మనో........నన్ను చంపేసావా?' 'పాముకరచి చచ్చిపోయారు' అన్నాడు గుమస్తా. 'పాము కరచిందా? భగవంతుడా! ఇంత అన్యాయం నీకెందుకు? నేను పచ్చని ముఖంతో కన్పించడం నీకిష్టంలేదూ? నీకు దయలేదా? మనో.... నాతో మాట్లాడవా? నామాట వినేవారులేరా? అలా అయితే నేను నిన్నే చేరుకుంటాను'. 'అమ్మా అలా అనగూడదమ్మా' అని గుమస్తా అన్నాడు. రాధ మాట్లాడలేదు. ఆమెకు ఆ పిచ్చుక, దాని మొగుడు చచ్చిపోవడం....అది ఇంకోదానితో వెళ్ళిపోవడం కన్పించాయి. భయపడిపోయింది. బ్రతికివుంటే తన జీవితంకూడా అంతే అవుతుందని హడలిపోయింది. నేనా వచ్చుకలా చేయను........నాకే ప్రపంచమక్కరలేదు. నా భర్తే నాకు కావాలి' అంటూ మనో.... నేనూ వస్తా........నేనూ వస్తాను మనో....' అని అతనిమీద సోలిపోయింది.

ఆ విధంగా ఆమె ప్రాణాలు ప్రేమార్పణమయి

# మోసం

శ్రీ వుయ్యూరు వెంకటరామిరెడ్డి.

కావమ్మకు పదహారేళ్ళు నిండక మునుపే తలిదండ్రులు గతించినా భర్త వెంకటేశ్వరరావు ఆర్జనపరుడు కాబట్టి ముచ్చటలకు లోటులేకుండా చేసేవాడు. మందంగానూ నాజూకుగాను ఆమె నడుస్తూ వుంటే ఎవరివైపు చూస్తున్నదో తెలీనంత మజాగా వుండేది. అందరూ ముగ్ధులైపోయేవారు.

బందరులో బీచిగాలిని పీల్చడానికి వచ్చే యువకులలో మధుసూధనరావు కేవలం కావమ్మకోసమే అన్నట్టు ఆమె తరుచూ విహరించే స్థలాలదగ్గర కాచి ఆమెతో సరిగ్గా నడచేవాడు. మధు అందమైనవాడు. రౌడీ. స్త్రీచూపులలోనే అతడు ఆస్త్రీ మంచిదో చెడ్డదో చెప్పేశేవాడు. కావమ్మ అతన్ని చాలాసార్లు చూచింది. ఆ చూపులలో తృణీకరణంలేదు.

కొంచెం కవ్వించినలాగుంది. అంతే!

కనుచీకటి పడుతూవుంది. కావమ్మ ఇంటికి పోదామనుకుంటూంది. భర్త ఆఫీసు నుంచి ఏమోకాని బీచికి మామూలుగా రాలేదు.

ఇంటికి పోయివుంటాడనుకుంది. పక్కనే నడుస్తూవున్న మధు ఆమెను తాకేడు. విడిన ఆమె పెదిమలను అతని పెదిమలు తాకినై. ఆమె నోరు మూసుకుపోయింది.

మద్రాసు.

కావమ్మకు అంతా కొత్తలోకం. మధు ఆమెకు సహాయం.

"కావమ్మా! డబ్బు అయిపోయింది."

"నాదగర నగలున్నాయి."

"అలా అనవద్దు. మన ప్రేమ మనకు సర్వం."

"పని సంపాదించేవరకూ ఇవి అమ్మితే వచ్చే డబ్బు చాలును. అనుమానించక అమ్మేసెయ్యి."

అయిష్టంగా అందుకున్నాడు.

సాయంత్రం అయింది.

వెళ్ళినవాడు తిరిగి రాలేదు.

వారం గడిచింది. ఆమెకు తిండిలేదు.

ఆమె హృదయం జల్లుమంది. మగవాడిని నమ్మకూడదనుకుంది. పాపజీవితంపై ఆమెకుపోయింది. రెండు నెలలు గడిచాయి. ఆమె స్థిరసంకల్ప అయింది.

ఒక్కనాటిఆమెతో కాలక్షేపానికి నూరురూపాయిలు యివ్వాలి. ఆమెకు డబ్బు లోటులేదు. అంతా డబ్బే—కామెర్లు అయినవాడికి ప్రపంచము పచ్చగా కనపడ్డట్టు.

బోలెడు డబ్బు గడించింది కాని!

సుఖం..................శూన్యం.

భ్రష్టులైనవాళ్ళకి సుఖమెక్కడ.

పాపాన్ని తనకు మప్పిన మద్రాసును విడిచి విశాఖపట్టణం చేరుకుంది. ఆమె దాతృత్వము వూరంతా నిండింది. ఆమె ఎవరోనని తలచారు. ఆమె ఒకనాడు వెర్రియాసుపత్రి చూడడానికి పోయింది. ఆమతి భ్రమణాలయము చూస్తూవుండగా ఆమె మతి చలించింది.

వెర్రివాళ్ళలో ఒకడు "నీవు నా భార్యలా వున్నావు" అని ఆమెను చూచి ఏడ్చేడు.

ఆమె నవ్వింది. అంతేకాని తనకొరకు వెదకి వెదకి వెర్రివాడైన భర్త అని ఆమె